వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 22 అక్టోబర్ 2023

## పురుగుల మందు తాగి కౌలు రైతు మృతి



మృతి చెందిన రామచంద్ర (ఫైల్‌ఫొటో)

పీలేరు. అక్టోబరు 21 ప్రభాతవార్తః

అప్పుల బాధ తాళలేక ఓ కౌలు రైతు పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన

మండలంలో చోటుచేసుకుంది. వివ రాలు ముడుపులవేముల గ్రామం వెంకటాద్రి ఇండ్లుకు చెందిన కౌలురైతు రామచంద్ర(46) అప్పుచేసి రెండు ఎకరాల పొలంలో టమోటా పంట సాగుచేశారు. టమోటా ధరలు పూర్తిగా పతనమవడంతో చేసిన అప్పులు తీర్చలేక అప్పులు ఇచ్చిన వారి వేధింపులు తట్టుకోలేక పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు హుటాహుటిన పీలేరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న పీలేరు పోలీసులు జరిగిన ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. మతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## లక్ష్మిదేవి అలంకారములో అమ్మవారు

బద్వేలు ప్రభాత వార్త



అనఘాదేవి సమేత దత్తాత్రేయ స్వామి దేవాలయంలో దసరా సందర్భంగా అమ్మవారు లక్ష్మీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

# పోలీసుల సేవలు అజరామరం.. స్ఫూర్తిదాయకం

### - దేశరక్షణలో సైనికులు, ప్రజాస్వామ్య శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు అభినందనీయం





కడప క్రైం, అక్టోబరు 21, ప్రభాతవార్త

శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం విధుల్లో ఉండే పోలీసు అధికారులు, సిబ్బంది సేవలు వెలకట్టలేనివని 4వ జిల్లా అదనపు న్యాయమూర్తి మరియు జిల్లా ఇన్‌ఛార్జి ప్రధాన న్యాయమూర్తి దీనాబాబు కొనియాడారు. ప్రజల ధన, మాన, ప్రాణాలను రక్షించే క్రమంలో ప్రాణాలు సైతం అర్పించారని ప్రాణ త్యాగం చేసిన అమరులైన పోలీసులకు నివాళి అర్పించారు. ప్రజల క్షేమం కోసం త్యాగాలు చేసిన వారిని ఎప్పటికీ మరువలేమన్నారు. శనివారం నగరంలోని పోలీసు పరేడ్ మైదా నంలో నిర్వహించిన స్మృతి పరేడ్‌కు జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్‌తో పాటు జిల్లా ఇన్‌ఛార్జి ప్రధాన న్యాయమూర్తి దీన బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా పోలీసు అమరవీరుల స్థూపం వద్ద జిల్లా ప్రధాన న్యాయమూర్తి, ఎస్పీలు పుష్పగుచ్ఛాలుంచి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భం గా జిల్లా ఇన్‌ఛార్జి ప్రధాన న్యాయమూర్తి దీనాబాబు మాట్లాడుతూ పోలీసు యూనిఫాంకు సమాజంలో అత్యంత గౌరవం ఉందన్నారు. పోలీసు శాఖలో విధులు సంక్లిష్టంగా ఉంటాయన్నారు. దేశానికి సైనికులు, పోలీసు వ్యవస్థ రెండు కళ్లు లాంటివని, కళ్లు బాగున్నప్పుడే సమాజం సురక్షితంగా ఉంటుందన్నారు. కరోనా సమయంలో ప్రజలను కట్టడి చేసి వారి ప్రాణాలను కాపాడాలరని కొని యాడారు. దేశంలో తమ బాధ్యతను నెరవేర్చే క్రమంలో 38 వేల మంది పోలీ సులు ప్రాణాలు అర్పించారన్నారు. క్రిమినల్ జస్టిస్ సిస్టంలో పోలీసుశాఖ పాత్ర అమోఘమన్నారు. జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ మాట్లాడుతూ అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని 1959, అక్టోబరు 21న లడఖ్‌లో హాట్ స్ప్రింగ్స్ వద్ద పది మంది సీఆర్‌పీఎఫ్ జవాన్ల ను అక్రమంగా భారత దేశ భూభాగంలోకి వచ్చిన చైనా దేశపు దళాలు బలిగొన్నాయని తెలిపారు. అమరవీరులైన వారి ప్రాణ త్యాగాన్ని స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబరు 21న పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవంగా జరుపుకుంటున్నామని వివరించారు. దేశ రక్షణ లో పోలీసుల పాత్రపై ప్రజలకు స్పష్టత లేదని, ట్రాఫిక్, సమీప పోలలీసు స్టేషన్‌లో పోలీసు వ్యవస్థ వరకే అనుకుంటారని కానీ దేశ భద్రతకు సంబంధించి లీడ్ రోల్ పోషించేది కూడా పోలలీసే అని గుర్తుంచుకోవాలన్నారు. ప్రతి రోజు పోలీసులు తమ విధుల్లో పడే కష్టాన్ని గుర్తిస్తూ ఈ రోజు అమరవీరుల దినం రోజు స్మరించుకుంటున్నామన్నారు. నిరంతరం ప్రజల పరిరక్షణకు అంకితమవుతా రన్నారు. ప్రజలు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించాలని ఎస్పీ కోరారు. కార్యక్రమంలో భాగంగా అమరులైన పోలీసు, హోంగార్డుల కుటుంబ సభ్యులకు జ్ఞాపికలు అందజేశారు.

**పోలీసులు వినియోగించు ఆయుధాల ప్రదర్శన**

పోలీసులు వినియోగించే ఆయుధాలు, సామగ్రి ప్రదర్శన ఓపెన్ హౌస్ ఏర్పాటు చేశారు. బాంబు డిస్పోజబుల్ టీం, ఫింగర్ ప్రింట్, పోలీసు కంట్రోల్ రూం, కమ్యూనికేషన్స్ ఆయుధాల విడి భాగాల సమూచారం గురించి జిల్లా ఎస్పీ వివరించారు. బాంబ్ డిస్పోజబుల్ టీం వినియోగించే డిప్ సెర్చ్ మెటల్ డిటెక్టర్, టెలీస్కోప్ మ్యానిపులేటర్, రిమోట్ వైర్ కట్టర్‌లను ప్రదర్శనలో ఉంచారు.

**ప్రత్యేక ఆకర్శణగా నిలిచిన పోలీసు జాగిలాలు రూబీ, డయానా**

ప్రదర్శనలో నేర పరిశోధనలో ఉపయోగించే డా స్క్వాడ్ బృందంలో ఇటీవల నూతనంగా చేరిన డయానా, రూబీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. జిల్లా ఎస్పీ జాగిలాల గురించి జిల్లా ఇన్‌ఛార్జి ప్రదాన న్యాయమూర్తికి వివరించారు. నేర పరిశోధనలో, వీఐపీల రక్షణలో కీలకపాత్ర పోషిస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ తుషార్ డూడి, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అదనపు ఎస్పీ ప్రవీణ్‌కుమార్, ఏఆర్ అదనపు ఎస్పీ కృష్ణారావు, ఏఆర్ డీఎస్పీ రమణయ్య, డీఎస్పీ బాలస్వామిరెడ్డి, స్పెషల్ బ్రాంచి ఇన్‌స్పెక్టర్ అశోక్‌రెడ్డి, ఆర్ఐలు వీరేష్, సోమశేఖర్ నాయక్, శ్రీశైలంరెడ్డి, ఆనంద్, నగరంలోని సీఐలు, ఎస్సైలు, పోలీసు అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, అసోసియేషన్ సభ్యులు అమరులైన పోలీసు సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

### పొసిషన్ సర్టిఫికెట్లతో

# ప్రభుత్వ భూమిపై కన్ను



జాతీయ రహదారి ఆనుకొని ఉన్న ప్రభుత్వ భూమి



నాయకులు కన్నేసిన డీకేటీ పట్టా భూమి ఇదే

### - తహసీల్దార్‌పై నాయకుల ఒత్తిళ్లు
### - డీకేటీ పట్టాలను వదలని వైనం

సంబేపల్లె, అక్టోబరు 21, ప్రభాతవార్త:

అన్నమయ్య జిల్లాలో ప్రభుత్వ భూములు కాపాడేది ఎవరు.. జిల్లా కేంద్రం కావడంతో భూములకు విలువలు పెరిగాయి. సంబేపల్లి మండలం జిల్లా కేంద్రానికి 10 కి.మీ దూరం ఉండడంతో జాతీయ రహదారి ఆనుకొని ఉన్న భూములకు మంచి గిరాకీ ఉంది. దీంతో చోటా మోటా నాయకుల కళ్లు ప్రభుత్వ భూములపై పడ్డాయి. 5 నుంచి 10 సెంట్లు ఎలాగైనా స్వాధీనం చేసుకోవాలి. అందుకోసం కొత్త పద్ధతిని కనిపెట్టారు. హౌసింగ్ పొసిషన్ పేరుతో గాలం వేశారు. తహసీల్దారుకు అధికార పార్టీ నాయకులు ఒత్తిళ్లు పెరిగాయి. పొసిషన్ పేరుతో ప్రభుత్వ భూములే కాదు ఇతరులకు ఇచ్చిన డికేటీ భూముల్లో కూడా పొసిషన్ ఇచ్చేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలంటూ ఒత్తిడి తెస్తున్నారు. మోటకట్ల సమీపంలో ఈ భూమి జాతీయ రహదారిగా ఆనుకొని ఉంది. ప్రజా ప్రభుత్వ అవసరాలకు వినియోగించుకోవాల్సిన ఈ భూమిపై స్థానిక నాయకుల కన్ను పడడంతో ఎలాగైనా సొంతం చేసుకునేందుకు రెవెన్యూ అధికారులపై తీవ్ర ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం. ఇదే కాకుండా ఇతరులకు ఇచ్చిన డికేటీ భూములు కూడా వదలడం లేదని సమాచారం.

**హౌసింగ్ పొసిషన్‌కు ప్రతిపాదన సిద్దం చేస్తున్న భూమి ఇదే..**

ఇది సంబేపల్లె మండలం మోటకట్ల పంచాయతీ కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారి ఆనుకొని ఉన్న భూములు సర్వే నంబరు 467 ప్రభుత్వ భూమి. ఇందులో 40 సెంట్లు ప్రభుత్వ భూమి జాతీయ రహదారి ఆనుకొని ఉంది. సర్వే నంబరు 468లో డీకేటి 3 ఎకరాల 57 సెంట్లు పైకి 0.60 సెంట్లు ఉంది. ఈ భూమి యజమానిగా ఉన్నారు. అతనితో పాటు పెదనేకాలువ రెడ్డప్ప పేరు మీద 0.60 సెంట్లు ఉంది. ఈ భూమి ఇతరులకు హౌసింగ్ పొషిసన్ ఇచ్చేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. ఇటీవల పెద్దిఏకాలువ వెంకటరమణ తన భార్యకు 0.30 సెంట్లు స్థలం కేటాయించారు. ప్రస్తుతం ఆ స్థలంలో ఆమె కంచె వేసుకొని ఉన్నారు. అయితే కొంత మంది ఇదే భూమి డీ ఫారాలు చూపించి ఇప్పటికే 4, 5 మంది నేతలు మారినట్లు సమాచారం. కోట్లు విలువైన ప్రభుత్వ భూములను కాపాడే అధికారులు అధికార పార్టీ నాయఃకులకు లోబడి ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన బాధ్యత పైస్థాయి అధికారులపై ఉంది. ఈ విషయంపై తహసీల్దారు మహేశ్వరి బాయ్‌ని వివరణ కోరగా అధికార పార్టీ నాయకులు ప్రతిపాదనలు సిద్ధం చేయమని చెప్పిన మాట వాస్తవమే అన్నారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలను మరువరాదు



రాయచోటి. అక్టోబరు 21, ప్రభాతవార్త

### - జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్, ఎస్‌పి కృష్ణారావు
### - శాంతిభద్రతల పరిరక్షణలో అమరులైన పోలీసులందరికీ జోహార్లు

పోలీసు అమరుల త్యాగాలను మరువరాదని జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్ పేర్కొన్నారు. పోలీసు అమరువీల సంస్మరణ దినం సందర్భంగా శనివారం ఉదయం జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్ సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అమరులైన పోలీసు వీరులకు జిల్లా ఎస్పీ కృష్ణారావు, జేసీ ఫర్హాన్ అహ్మద్‌ఖాన్, అడిషనల్ ఎస్పీ డా.రాజ్ కమల్ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని 1959, అక్టోబరు 21న లడఖ్‌లో హాట్ స్ప్రింగ్స్ వద్ద పది మంది సీఆర్‌పీఎఫ్ జవాన్లను అక్రమంగా భారత దేశ భూభాగంలోకి వచ్చిన చైనా దేశపు దళాలు బలిగొన్నాయని తెలిపారు. అమరవీరులైన వారి ప్రాణ త్యాగాన్ని స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా జరుపుకుంటున్నామని వివరించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దేశ రక్షణలో పోలీసుల పాత్రపై ప్రజలకు స్పష్టత లేదని, ట్రాఫిక్, సమీప పోలలీసు స్టేషన్‌లో పోలీసు వ్యవస్థ వరకే అనుకుంటారని కానీ దేశ భద్రతకు సంబంధించి లీడ్ రోల్ పోషించేది కూడా పోలీసే అని గుర్తుంచుకోవాలన్నారు. ప్రతి రోజు పోలీసులు తమ విధుల్లో పడే కష్టాన్ని గుర్తిస్తూ ఈ రోజు అమరవీరుల దినం రోజు స్మరించు కుంటున్నామన్నారు. నిరంతరం ప్రజల పరిరక్షణకు అంకితమవుతా రన్నారు. ప్రజలు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించాలని ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్హాన్ అహ్మద్‌ఖాన్, అడిషనల్ ఎస్పీ డా.రాజ్‌కమల్ తదితరులు పాల్గొన్నారు.

# రామరాజ్యంలా జగన్ పాలన

### గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



రాయచోటి. అక్టోబరు 21, ప్రభాతవార్త

రామరాజ్యంలా జగన్ పాలన సాగుతోందని వైఎస్ఆర్‌సీపీ రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. రాయ చోటి మున్సిపాలిటీ బోస్‌నగర్ సచివాలయ పరిధిలో ఉదయం 7 గంటలకే గడప గడపకు మన ప్రభుత్వంను మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్ బాషా, వైస్ ఛైర్మన్ దశరథరామిరెడ్డిలతో కలిసి శ్రీకాంత్‌రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వంను ప్రారంభించారు. సాయి గణేష్‌వీధి, వెంకటేశ్వర స్ట్రీట్, ఉమా మహేశ్వర స్ట్రీట్, సరస్వతి నగర్, ఎస్.ఆర్.స్ట్రీట్, ఠాగూర్ స్ట్రీట్‌లలో శ్రీకాంత్‌రెడ్డి ఇంటింటికెళ్లి ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించి ఎంత మేరకు లబ్ధి చేకూరిందో వివరించారు. సీఎం జగన పాలన వైపు దేశమంతా చూస్తోందని ఆయన పాలనను కొనియాడారు. అర్హతే ఆధారంగా ప్రజల చెంతకే సంక్షేమం, అభివృద్ధి పథకాలను అందిస్తున్నారన్నారు.

**అక్క చెల్లెమ్మల అందరి నోటా ఇదే మాట**

మహిళలకు ప్రతి అంశంలోనూ సీఎం జగనన్న పెద్ద పీట వేస్తున్నారని బోస్ నగర్ ప్రాంత మహిళలు శ్రీకాంత్‌రెడ్డిరెడ్డి ఎదుట సంతోషం వ్యక్తం చేశారు. చారిత్రాత్మక బిల్లు ద్వారా అన్ని రంగాల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించి వారికి గౌరవ స్థానం కల్పిస్తున్నారని విప్లవాత్మక మార్పులతో సంస్కరణతో మహిళలకు లబ్ధి చేకూర్చుతున్నారన్నారు. పట్టణ అభివృద్ధిలో ఎమ్మెల్యే సేవలు అమోఘమని గడప గడపనా ఆయనకు అభినందనల వెల్లువలు పలికారు. గడప గడపన ఆయనకు ఘనస్వాగతంతో నీరాజనాలు పలికారు. ఈ కార్యక్రమంలో మదనపల్లె పరిశీలకులు హబీబుల్లాఖాన్, డీసీసీబీ డైరెక్టర్ షేక్ వెంకటరామిరెడ్డి, వైఎస్ఆర్‌సీపీ నాయకులు ఫయాజ్ అహ్మద్, జానం రవీంద్ర యాదవ్, విజయ భాస్కర్, సంజీవయ్య, జగదీష్‌రెడ్డి, శేఖర్, మున్సిపల్ డీఈ సుధాకర్ నాయక్, ఆర్ఐ మల్లికార్జున, రెవెన్యూ డీటీ రామాంజనేయులు, ఇతర శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇన్‌కంట్యాక్స్ దాడులతో ఉద్రిక్తత

### - ఏం జరుగుతుందోనని ప్రజల ఆసక్తి
### - బంగారు వ్యాపారుల్లో గుబులు

ప్రొద్దుటూరు క్రైం, అక్టోబరు 21, ప్రభాతవార్త:




నిన్న, మొన్నటి వరకు రాజకీయాల వైపు చూసిన ప్రజలు నేడు ప్రొద్దుటూరు పట్టణం బంగారు అంగళ్ల వీధిలో గత మూడు రోజులుగా సెంట్రల్ ఇన్‌కం ట్యాక్స్ అధికారులు తనిఖీల విషయమై ఆసక్తిగా చర్చించుకుంటున్నారు. ఇదేంటి మూడు రోజులుగా తనిఖీలా అని ఒకరినొకరు చర్చించుకోవడం జరుగుతోంది. దుకాణాల్లో ఉన్న వారు దుకాణాల్లో చరక్కించుకుంటున్నారు. బయట వారితో కమ్యూనికేషన్ లేదు. ఎవరైనా ఆ దుకాణాల్లోకి వెళ్తే వారి సెల్‌ఫోన్లు పనిచేయవు. అంటే సెంట్రల్ ఇన్‌కంట్యాక్స్ అధికారులు అక్కడ ఏవైనా జామర్లు ఏర్పాటు చేశారా..? అయ్యే ఉంటుందని చాలా మంది ఎక్కడా లేని విధంగా ప్రొద్దుటూరులో నాలుగు రోజులుగా దుకాణాల్లోనే ఎందుకు తనిఖీలు చేస్తున్నారో అర్థం కాక తలలు పట్టుకుంటున్నారు. వెయ్యి మందికి ఎపైగా దుకాణాలు మూతపడ్డాయి. బంగారు కొనుగోలు కోసం వచ్చిన ప్రజలు వెనక్కి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. వ్యాపారుల నుంచి చాలా మంది వ్యాపారులు కొనఉగోలు చేసి క్రయ విక్రయాలు చేస్తున్నారన్న పక్కా సమాచారంతోనే ఏకకాలంలో నాలుగు దుకాణాలను ఒక ఇంటిపై అధికారులు తమ ఆధీనంలోకి తీసుకొని విచారణ కొనసాగిస్తున్నారు.

# పార్వతి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు

### -ఆలయ మర్యాదలతో అధ్యక్షులు కేవి.సుబ్బారావుకు కమిటి సభ్యులు ఘన సన్మానం





బద్వేలు అర్బన్, అక్టోబర్20 ప్రభాతవార్త

దసరా ఉత్సవాలలో భాగంగా శనివారం బద్వేలు పట్టణంలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిశాలలో ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కే.వి. సుబ్బారావు,గౌరవ అధ్యక్షులు పివిఎన్ ప్రసాద్, రాచపూడి సాయిక్రిష్ణ సెక్రటరీ కొలిశెట్టి నాగరాజ, ట్రెజరర్ చంద్రశేఖర్, జాయింట్ సెక్రటరీలు సగళా సురేష్ బాబు, వైభవ్ ప్రసాద్, ఉపాధ్యక్షులు మునగా చలమయ్య, దర్శి వెంకటేశ్వర్లుతో పాటు ఆర్యవైశ్య యువజన సంఘం, ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో తెల్లవారుజామునుంచే అమ్మవారికి వివిధ రకాల విశేషపూజలు వైభవంగా చేశారు. రాత్రి శ్రీ పార్వతితిదేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శన మిచ్చారు. ప్రత్యేక ఉభయదాతలుగా కీ.శే.మాలేపాటి సుబ్బరాయుడు, సతీమణి కీ.శే. లక్ష్మి తాయారమ్మ కుటుంబ సభ్యులకు మాలేపాటి వెంకటసునీల్‌కుమార్ సతీమణి నవలత, వెంకటసురేంద్రకుమార్ సతీమణి లలితా కుమారి, వెంకట సురేష్‌బాబు సతీమణి రూపాదేవి కుటుంబ సభ్యులకు 10రోజులు లైటింగ్ డెకరేషన్ ఉభయ దాతలుగా మెంటా వెంకటనాగేశ్వరరావు, సతీమణి లక్ష్మినారా యణమ్మ కుటుంబ సభ్యులకు ఆలయ కమిటి సభ్యులు ప్రత్యేక బ్యాండు మేళ తాలాలతో ఆహ్వానం పలుకుతూ అమ్మవారి సన్నిధిలో విశేష పూజలు చేశారు. దసరా ఉత్సవాలలో భాగంగా ఆలయ కమిటి సభ్యులు కేవి.సుబ్బా రావు, సెక్రటరీ నాగరాజరావుకు ఆలయ మర్యాదలతో గజమాల, శాలువతో ఘనంగా కమిటి సభ్యులు సత్క రించారు. అడుగడగునా పలువురు ఆర్యవైశ్యులు ఇరువురిని శాలువాలతో సత్క రించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.ఈ కార్య క్రమంలో మహిళా మండలి అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మి, స్టేట్ ఉపాధ్యక్షు రాలు కొండపల్లి దేవి, జిల్లా జనరల్ సెక్రటరీ దేవతి లలిత, శిరీష, సెక్రటరీ ధనమ్మ, బచ్చు పార్వతమ్మ, బచ్చు నాగలక్ష్మి, పేర్ల కళ్యాణి, వందవాసి ధనమ్మ, పద్మ, వరలక్ష్మి వెంకటసుబ్బమ్మ, శారద, విజయ యువజన సంఘం కమిటి సభ్యులు పాల్గొన్నారు.



రాయచోటి అక్టోబర్ 17, ప్రభాతవార్త
ప్రొద్దుటూరు అమ్మవారిశాలలో
శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో అమ్మవారు



బ్రహ్మంగారిమఠం అక్టోబర్ 21, ప్రభాతవార్త
దసరా మహెూత్స వాలలో భాగంగా శనివారం భక్తులకు శ్రీ సరస్వతి దేవి అలంకరణలో జగన్మాత శ్రీఈశ్వరీదేవి అమ్మవారు దర్శన మిచ్చారు

## ఎంపిడిఓగా షేక్‌హసీనా బాధ్యతల స్వీకరణ

గోపవరం,అక్టోబర్ 21 ప్రభాతవార్త;



ఎంపిడిఓగా షేక్ హసీనా శని వారం పదవీ బాధ్యతలను స్వీకరించారు. అనంతరం ఆమె విలేక రు లతో మాట్లాడుతూ నాకు వచ్చిన ఈ అవకాశాన్ని పేద ప్రజల అభివృద్ధికి ఉపయోగిస్తా మన్నారు. అర్హులైన ప్రతి ఇక్కరికీ ప్రభుత్వ పదకాలను చర్యలు తీసుకొంటామన్నారు. ప్రభుత్వ అధికారులందరూ సహకరించాలని ఆమె కోరారు.

## పోలీసు అమరవీరులకు అశ్రునివాళి



జమ్మలమడుగు, అక్టోబరు 21, ప్రభాతవార్త

దేశవ్యాప్తంగా శాంతి భద్రత లను కాపాడడంలో అసువులు బాాి న పోలీసు అమరవీరులకు భార తీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జమ్మలమడుగు పట్టణం లోని ఎరు కల కాలనీ వద్ద జమ్మలమడుగు పట్టణంలోని ఎరుకల కాలనీ వద్ద కొవ్వొత్తులు వెలిగించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ ఎస్సీ మోర్చా నాయకులు మేకల ఆంజనేయులు మాట్లాడుతూ భారత్-చైనా సరిహద్దు లోని లడక్ ప్రాంతాల్లో హాట్ స్ప్రింగ్స్ వద్ద 1959 అక్టోబరు 21న డీఎస్పీ కరం సింగ్ నేతృత్వంలో పంజాబ్‌కి చెందిన 10 మంది సీఆర్పీఎఫ్ జవాన్లనుచైనా వారితో పోరాడి వవీరమరణం పొందారని వారి త్యాగాన్ని స్మరించుకుంటూ ఏటా పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకుంటామని వివరించారు. కార్యక్రమంలో నాగేశ్వరం గోవిందమ్మ, నాసరీ అరుణమ్మ, అంబిక, నాగస్వరం యువరాజు, చేపల మునిస్వామి, షేక్ షరీఫ్, నాగస్వరం నాగరాజు, కందుల సురేష్, సుక్క భాస్కర్, విగ్నేష్, మొహ్మద్ రఫీ, నార్పల బ్రహ్మానందరెడ్డి, ఒరుగంటి పెద్దలయ్య, రమేష్ పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యేకి షాకిచ్చిన టీడీపీ

ప్రొద్దుటూరు క్రైం, అక్టోబరు 21, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు టీడీపీ టికెట్ తన కే అంటూ ఇటీవల వార్తల్లో నిలిచిన ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డికి టీడీపీ అధిష్టానం షాకిచ్చింది. విజయవాడలో రాష్ట్ర స్థాయి టీడీపీ విస్తృత స్థాయి సమా వేశానికి ఆయనకు ఆహ్వానం అందలేదు. అయితే ఈ సమావేశానికి టీడీపీ ఎమ్మె ల్యే, ఎమ్మెల్సీ, నియోజకవర్గం ఇన్‌ఛార్జిలు, మాజీ ఎమ్మెల్యేలకు టీడీపీ అధి ష్టానం నుంచి ఆహ్వానాలు అందాయి.

## పత్తూరులో చోరీ కేసు నమోదు



ఖాజీపేట అక్టోబర్ 21, ప్రభాతవార్త

ఖాజీపేట మండలం పత్తూరు గ్రామం మాలవాడకు చెందిన విమ లమ్మ ఇంట్లో చోరీ జరిగింది వివ రాల్లోకెళ్తే ఈమె తన ఇంటి నుండి 14.10.2023 తేదీ ఉదయం కడప లోని కుమారుని ఇంటికి వెళ్లి, తిరిగి 20.10.2023 సాయంత్రం 4 గంటల సమయంలో ఇంటికి వచ్చి చూడగా ఇంటికి లోపల గడియపెట్టడం గమనించి అనుమానం వచ్చి ఇంటి కిటికీ లో నుండి చూడగా హాల్ లో వస్తువులు చిందరవందగా పడి వుండి, రెండో రూమ్‌లోని బీరువా కింద పడవేసి పగల గొట్టినట్లు గమనించి తన కుమారునికి ఫోన్ చేసి విషయం చెప్పగా, కుమారుడు కడప నుండి వచ్చి చూడగా బీరువాలో ఉన్న రెండు తులాల బంగారు చైను, 80,000/- నగదు కనిపించలేదని ఖాజీపేట స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దొంగలు ఇంటిలో లేని సమయంలో గవాజి గుండా ఇంటిలోకి ప్రవేశించి దొంగతనంకి పాల్పడి ఉండవచ్చని విమలమ్మ తెలిపారు. మైదుకూరు రూరల్ సీఐ శ్రీనాథ్ రెడ్డి, ఖాజీపేట రాజరాజేశ్వర రెడ్డి, క్లూస్ టీమ్ సిబ్బంది వచ్చి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. దీనిపై ఖాజీపేట పోలీస్ స్టేషన్ కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.

## తూతూ మంత్రంగా ఉపాధి హామీ సామాజిక తనిఖీలు

### – సర్వత్రా విమర్శలు గుప్పిస్తున్న వైనం



ఓబులవారిపల్లె, అక్టోబరు 21, ప్రభాతవార్త

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజల ఉపాధి అవకాశం కోసం ఈ పథ కం వలసలు నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. అయితే ఈ పథకం ఉద్దేశం పేద ప్రజలు ఆకి ఈర్చేం దుకు. ఈ పనులు చేపడుతున్నట్లు తెలు స్తోంది. అయినా ఎక్కడ ఉపయోగం లేని చోట అవగాహనాలోపంతో కొంద రు ఉపాధి హామీ పనులు చేపడుతూ ఉపాధి హామీ నిధులు ఏటిపాలు చేస్తూ కొందరికి బోజ్యంగా మారుతోందని పలువురు విమర్శి స్తున్నారు. ఊతూ మం త్రంగా సామాజిక తనిఖీలు చేపడుతూ మమ అనిపిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు చొరవ చూపి మండలంలో జరిగిన పనులను పర్యవేక్షిస్తూ నిజాలు నిగ్గుతేలుతాయని మేధావులు, విశ్లేషకులు, ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా ఫ్రెషర్స్‌డే వేడుకలు

ప్రొద్దుటూరు అక్టోబర్ 21, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు మండల పరిధిలోని గౌతమి మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ విద్యార్థినిలు జూనియర్ విద్యార్థినిలకు ఘన స్వాగతం పలికినట్లు కళా శాల ప్రిన్సిపాల్ వై ప్రకాష్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలిటెక్నిక్ కోర్సులతో అమ్మాయిలకు మంచి ఉద్యోగ అవకాశాలు వున్నాయని, అలాగే కష్టపడి చదివితే కోరుకున్న స్థానాన్ని అందిపుచ్చుకోవచ్చని తెలిపారు. అలాగే ఎంత చదివామన్నది కాదు, ఆ చదువు మనకు ఎంత సంస్కారం నేర్పిం దన్నదే ముఖ్యం అని తెలియచేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యోగి వేమన విశ్వ విద్యాలయం డీన్ ఆఫ్ ఫ్యాకల్టి ఇంజనీరింగ్ డాక్టర్ రమణయ్య మాట్లాడుతూ అమ్మాయిలు విద్యా రంగంలో మంచి విజయాలు సాధిస్తున్నారని సాంకేతిక విద్య ద్వారా సృజనాత్మక శక్తిని పెంపొందించుకోవచ్చని తెలిపారు. అలాగే 2022-23. విద్యా సంవత్సరానికి గాను అకడమిక్ టాపర్‌గా నిలిచిన విద్యార్థినిలకు నగదు బహుమతిని అందచేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల కరస్పాండెంట్ బాబమ్మ, డైరెక్టర్లు నాగూరు, రవీంద్రా రెడ్డి, కో డైరెక్టరు శైలూష, అకడమిక్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఉమాకాంతం వివిధ విభాగ అధిపతులు సుబ్బన్న, జబీర్, యాకూబ్ అలీ, విజయమ్మ, అధ్యాపక, అధ్యాప పకేతర విద్యార్థినిల బృందం పాల్గొన్నారు.

## 50వ డివిజన్‌లో బాబుతో నేను

### – టీడీపీ నాయకులు లక్ష్మిరెడ్డి, అమీర్‌బాబు, మన్‌మోహన్‌రెడ్డి



కడప వైద్యవిభాగం, అక్టోబరు 21, ప్రభాతవార్త:

నగరంలోని 50వ డివిజన్‌లో చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుపైన భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ తెదేపా సీనియర్ నాయ కులు, తెదేపా కడప నియోజకవర్గం మాజీ ఇన్‌ఛార్జి వి.ఎస్. అమీర్‌బాబు, జిల్లా పరిషత్ మాజీ వైస్ ఛైర్మన్ ఆలంఖాన్‌పల్లె లక్ష్మిరెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షులు జి.మన్‌మోహన్‌రెడ్డిలు శనివారం బాబుతో నేను కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేలో జరిగిన మహానాడులో జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబునాయుడు పేదలకు ఆరు మేనిఫెస్టో పథకాలు అమలు చేయడం జరిగిం దన్నారు. విద్యుత్తు ఛార్జీలను ఒక పైసా కూడా పెంచే ప్రసక్తే లేదని చెప్పడం జరిగిందని సంక్షేమ పథకాలను మేనిఫెస్టోలో ఆయన అధికారంలోకి రాగానే ప్రజలకు ఉపయోగపడే రీతిలో పాలన సాగిస్తారన్నారు. పేద వారిని దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి పథంలో నడిపించడానికి చంద్రబాబునాయుడు మేనిఫెస్టో తయారు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పునరావాస గ్రామాల అభివృద్ధికి సహకరించండి

### – మండల కన్వీనర్ సాయికిశోర్‌రెడ్డి



ఓబులవారిపల్లె, అక్టోబరు 21, ప్రభాతవార్త:

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మంగంపేట ఏపీఎండీసీ పరిధిలో ఉన్న నాలుగు గ్రామాలైన పునరా వాస గ్రామాలకు తరలింపులో వారికి న్యాయం చేసి నాలుగు గ్రామాలకు సమపాళ్లలో న్యాయం చేసి గ్రామాల అభివృద్ధికి సహకరించాలని ఏపీ ఎండీసీ ఎండీ వెంకటరెడ్డిని మండల కన్వీనర్ ఏపీ టూరిజం డైరెక్టర్ వత్తలూరు సాయికిశోర్‌రెడ్డి కోరారు. శనివారం స్థానిక ఏపీఎండీసీ కార్యాలయంలో సీపీవో సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో బ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు మైన్ ఓనర్ ఒరుగంటి నవీన్‌కుమార్, తల్లెం వెంకరమణారెడ్డి, ఒరుగంటి అనిల్ కుమార్, మాజీ ఎంపీటీసీ సుబ్రమణ్యం ఆధ్వ ర్యంలో పలు సమస్యలను ఎండీ అర్జునుడు గ్రామానికి ఇంటి స్థలాలు చదు నైన ప్రాంతంలో ఇచ్చి వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. కార్య క్రమంలో గ్రామస్థులు కరీముల్లా, పందుగోళ్ల మని, వెంకటేష్, సుబ్బ రామయ్య, పలువురు దళిత నాయకులు, కార్మిక నాయకులు సుబ్రమణ్యం, ఎంపీటీసీ సుబ్రమణ్యం, పోకూరి మురళీ పాల్గొన్నారు.

## నడివీధి గంగమ్మ ఆలయంలో దసరా ఉత్సవాలు

కడప వైద్యవిభాగం, అక్టోబరు 21, ప్రభాతవార్త:



కడప నగరం హనుమప్ప వీధిలోని నాగుల కట్టవద్ద వెలసిన నడివీధి గంగమ్మ ఆలయంలో దసరా ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి శంకరాలలో అలంకారాలతో పూజ లు జరిగాయి. ఈనెల 15వ తేదీ నుంచి అమ్మ వారికి ప్రత్యేక అలం కారాలు, పూజలు ఆలయ పూజా రులు ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమాలు అన్ని ఆలయ, ఉత్సవ కమిటీ నిర్వాహకులు గోపాల్ సింగ్ ఆధ్వర్యంలో జరిగాయి.

## దేశ అభివృద్ధి బీజేపీ పాలనలోనే సాధ్యం

కడప కార్పొరేషన్, అక్టోబరు 21, ప్రభాతవార్త



బీజేపీ పాలనలో దేశం అన్ని విధాలుగా అభివృద్ధి సాధిస్తుందని బీజేపీ ఎస్సీ మోర్చా కోస్తా ఆంధ్ర జోనల్ ఇన్‌ఛార్జి అనంత కేశవరావు కొనియాడారు. కడప నగరంలో వారు మాట్లాడుతూ నాపై నమ్మకంతో బీజేపీ ఎస్సీ మోర్చా కోస్తా ఆంధ్ర జోనల్ ఇన్‌ఛార్జి బాధ్యతలు ఇచ్చి నందుకు కడప జిల్లా బీజేపీ అధ్య క్షులు ఎద్దలు వంగళ శశిభూషణ్‌రెడ్డి, కడ జిల్లా బీజేపీ ఇన్‌ఛార్జి దుద్దికుంట వెంక టేశ్వరరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కోసం నిరంతరం పని చేస్తానన్నారు.

## నలుగురు జూదర్లు అరెస్టు

రాజుపాళెం,అక్టోబర్21,ప్రభాతవార్త.

మండల పరిధిలోని వెలవలి గ్రామంలో శనివారం జూదం ఆడు తున్న శిబిరంపై ఏయస్ఐ సుబ్బారెడ్డి పోలీసుసిబ్బందితో దాడి చేసి నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.2120 లు నగదును స్వాదీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



ప్రొద్దుటూరు అర్బన్ అక్టోబర్ 21, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు శ్రీ రతనాల వెంకటేశ్వర స్వామి ఆలయంలో వెంకటేశ్వర స్వామి అలంకారం

## విస్తృత స్థాయి సమావేశంలో శ్రీనివాసరెడ్డి

కడప వైద్యవిభాగం, అక్టోబరు 21, ప్రభాతవార్త:

టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చె న్నాయుడు నారా లోకేష్ ఆధ్వర్యం లో మంగళగిరిలో జరుగుతున్న విస్తృత స్థాయి రాష్ట్ర పార్టీ సమా వేశానికి టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి హాజ రయ్యారు. ఈ సందర్భంగా పలువిషయాలు చర్చించడం జరిగిందన్నారు.

## ఆరోగ్యానికి వరం ఆయుష్మాన్ డా.వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ



రాయచోటి రూరల్. అక్టోబరు 21, ప్రభాతవార్త

ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన ఆరోగ్య యోజన డా.వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం ప్రజల ఆరోగ్యానికి వరం లాంటిదని యండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి అన్నారు. శుక్రవారం మాధవరం-2 గ్రామ సచివాలయంలో సచివాలయం కార్య దర్శి షేక్ షాజియా సుల్తానా ఏఎన్ఎంబీ శ్రీవిద్యలతో కలిసి గ్రామ వాలంటీర్లకు అభా కార్డులు ప్రజలకు పంపిణీ చేయమని అందజేశారు. ఈ పథకం కింద భారతదేశంలోని ఏదైనా ఎంపానెల్ చేయబడిన ఆసుపత్రులలో అభా కార్డు హోల్డర్, వారి కుటుంబ సభ్యులకు ఈ ఆయుష్మాన్ డా.వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా సంవత్సరానికి ఉచితంగా రూ.5లక్షల వరకు వైద్యం పొందడంలో సహాయపడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ షేక్ షహనాజ్ పర్వీన్, డిజిటల్ అసిస్టెంట్ బి.బాలకృష్ణ మరియు గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

## రాజంపేట ఎమ్మెల్యే మేడా దుర్మార్గాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తాం

### – రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రజా సంఘాల నేతల హెచ్చరిక



రాయచోటి రూరల్. అక్టోబరు 21, ప్రభాతవార్త:

రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి సుండుపల్లి మండలంలో చేస్తు న్న దుర్మార్గాలు ఆపకపోతే వాటికి వ్యతిరేకంగా ఉద్యమిస్తామని అన్నమయ్య జిల్లా ప్రజా సంఘా ఐక్యవేదిక నాయకులు హెచ్చరించారు. సుండుపల్లె మండ లంలో మేడా మల్లికార్జునరెడ్డి దాడులకు దౌర్జన్యాలకు బలైపోయిన బాధితులతో కలిసి అన్నమయ్య జిల్లా ప్రజా సంఘాల ఐక్యవేదిక శనివారం ఉదయం రాయ చోటి ఎన్జీవో హోంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## తెదేపా శ్రేణుల్ని ఎన్నికలకు సిద్ధం చేయండి

### – టీడీపీ విస్తృత స్థాయి సమావేశంలో నేతలకు ఆదేశం



రాయచోటి. అక్టోబరు 21, ప్రభాతవార్త:

రాష్ట్రంలో త్వరలో జరగనున్న ఎన్నికలకు తెదేపా శ్రేణుల్ని సర్వ సన్నద్ధం చేయాలని తెదేపా విస్తృత స్థాయి సమావేశంలో నేతలను ఆదేశించారు. టీడీపీ కేంద్ర కార్యా లయంలో శనివారం నారా లోకేష్ బాబు అచ్చెన్నాయుడు అధ్యక్షతన విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాయచోటి నియోజక వర్గం తెదేపా ఇన్‌ఛార్జి మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. తెదేపా ప్రధాన నాయకులను రమేష్ కుమార్‌రెడ్డి కలిసి ఆప్యాయంగా పలకరించుకున్నారు. టీడీపీ కార్యకర్తల చొక్కాలి ప్పించి జెండాలు పీకి దాడికి పాల్పడడంపై నారా లోకేష్ తీవ్రంగా ఖండించినట్లు రమేష్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్రంలోని తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు పాల్గొన్నారు.

## శిల్పారామంలో చిన్నారుల నృత్య ప్రదర్శనలు




కడప కార్పొరేషన్, అక్టోబరు 21, ప్రభాతవార్త:

కడప శిల్పారామంలో దసరా పండగ సందర్భంగా చిన్నారుల నృ్య ప్రదర్శ నలు అలరించాయి. విస్పా మూవీ పద్మాకర్ ఆధ్వర్యంలో శనివారం కడప శిల్పారామంలోని శిల్పకళా వేదికపై మదనపల్లికి చెందిన సూర్య డాన్స్ అకాడమీ చిన్నారులు భక్తి పాటలు, పల్లె, జానపద నృత్య ప్రదర్శనలు చేశారు. కార్యక్రమా న్ని శిల్పారామం అధికారి శివప్రసాద్‌రెడ్డి పర్యవేక్షించారు.



ప్రొద్దుటూరు అర్బన్ అక్టోబర్ 21, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు పాత మార్కెట్ లోని శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో ధనలక్ష్మి దేవి అలంకారం

## మొక్కలు నాటేందుకు రూ.80వేలు విరాళం



ప్రొద్దుటూరు అర్బన్ అక్టోబర్ 21, ప్రభాతవార్త

పట్టణానికి చెందిన ప్రముఖ హృద్రోగనిపుణుడు డాక్టర్ పాతకోట శ్రీనాథ్‌రెడ్డి ప్రొద్దుటూరు రాజీవ్ గాం ధీ నేషనల్ పార్క్ (ఎకో పార్క్) నందు 500 మొక్కలు పెంచడానికి రూ.80లు చెక్‌రూపంలో డీఎఫ్ఓ సందీప్ రెడ్డికి విరాళంగా అంద జేసారు. కార్యక్రమంలో డీఎఫ్ఓ సందీప్‌రెడ్డి, సబ్‌డిఎఫ్ఓ దివాకర్, ఎఫ్ఆర్ఓ హేమంజలి, ప్రముఖ న్యాయవాది దాదాపీర్ పాల్గొన్నారు.

## ప్రజాదరణ పొందుతున్న చల్లా రాజగోపాల్ అన్నదానం



ప్రొద్దుటూరు అక్టోబర్ 21, ప్రభాతవార్త

కొన్ని నెలలుగా ప్రొద్దుటూరు పట్టణంలో సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రొద్దు టూరు శ్రీకృష్ణాలయ కమిటీ అధ్య క్షులు షూటింగ్ బాల్ కడప జిల్లా అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం పౌర్ణమి రోజున నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి అశేష ప్రజాదరణ పొందు తుందని సిబిసి నాయకులు పేర్కొ న్నారు. శనివారం మైదుకూరు రోడ్డులోని అన్వర్ హాల్ వద్ద ఏర్పాటుచేసిన అన్న దాన కార్యక్రమాన్ని చల్లా రాజగోపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా నవరాత్రులలో భాగంగా వచ్చిన శనివారం రోజున మిఠాయితోపాటు అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి శనివారం పౌర్ణమి రోజున నిర్వ హించే అన్నదాన కార్యక్రమానికి ప్రజల నుండి విశేషాలు లభిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు భవిష్యత్తులో అమ్మవారి ఆశీస్సులతో మరిన్ని రోజులు అన్నదాన కార్యక్రమం చేసేందుకు ప్రయత్నం చేస్తానని తెలిపారు. ఈ అన్నదాన కార్య క్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరు కడుపునిండా తిని సంతృప్తిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్‌యార్డ్ చైర్మన్ వెలవలి నారాయణ రెడ్డి మూర బోయిన శ్రీనివాస యాదవ్ సీతంపల్లి రమణ ఏసునాథ్ రెడ్డి జయచంద్ర శివ బోడెం ప్రసాద్ నల్లం రవిశంకర్ నాయి బ్రాహ్మణసంఘం శ్రీనివాసులు శివానంద బీసీ సంక్షేమ సంఘం రామచంద్రరాజు ఈశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## రాష్ట్ర టిడిపి విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న ప్రవీణ్‌కుమార్



ప్రొద్దుటూరుఅర్బన్ అక్టోబర్ 21, ప్రభాతవార్త

టిడిపి జాతీయ ప్రధాన కార్య దర్శి నారా లోకేష్ ఆధ్వర్యంలో శని వారం మంగళగిరిలోని తెలుగు దేశం పార్టీ జాతీయ కార్యాలయంలో జరు గు తున్న "విస్తృత స్థాయి రాష్ట్ర పార్టీ సమావేశం"లో పాల్గొన్న ప్రొద్దు టూరు టిడిపి ఇంఛార్జి డాక్టర్ జివి ప్రవీణ్‌కుమార్ రెడ్డి, బద్వేలు యువ నాయకులు రితేష్ కుమార్ రెడ్డి జమ్మలమడుగు టిడిపి ఇంఛార్జి భూపేష్ రెడ్డి.

## హెల్మెట్ ధరించకపోతే కఠిన చర్యలు : ఎస్ఐ

రామాపురం, అక్టోబరు 21, ప్రభాతవార్త

ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహ నాలు నడ పాలని ఎస్సై కొండారెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం ఆయన ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధరించకుండా వెళ్తున్న వాహనదారులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణా పాయం తప్పుతుందని సూచిం చారు.కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ గిరీ, రఫీ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నిమిషాంబదేవి ఆలయంలో దసరా ఉత్సవాలు

కడప వైద్యవిభాగం, అక్టోబరు 21, ప్రభాతవార్త



కడప నగరం బెల్లంమండి వీధిలో వెలసిన నిమిషాంబ దేవి ఆలయంలో దసరా ఉత్సవాల సందర్భంగా దేవి శరన్నవ రాత్రి మహోత్సవాలు అత్యం త వైభవంగా జరిగాయి. ఈనెల 15 నుంచి ఉత్సవాలు మొదలు కాగా మొదటి రోజు దీక్షా బంధనాలంకారం, 2వ రోజు గజ లక్ష్మీ దేవి, 3, 4వ రోజులు బాలా త్రిపుర సుందరీ దేవి అలంకారం నిర్వహించారు. రోజు ఉదయం పంచా మృతాభిషేకం, సహస్ర నామార్చన, మంగళహారతి, మంత్ర పుష్పం, తీర్థ ప్రసాదాల వినియోగం జరిగాయి. ఈ కార్యక్రమాలన్నీ ఆర్య క్షత్రి య చిత్తారి సేవా సంఘం వ్యవస్థాపకులు జె.నరసింహం, అధ్యక్షులు సీబీ శ్రీధర్, సెక్రటరీ శివర కుమార్, ట్రెజరర్ సీబీ రవిశంకర్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.

## జీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్దరించాలి

### – కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చెప్పలి పుల్లయ్య




కడప వైద్యవిభాగం, అక్టోబరు 21, ప్రభాతవార్త

వైసీపీ ప్రవేశపెట్టిన జీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్దరించాలని కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చెప్పలి పుల్లయ్య డిమాండ్ చేశా రు. శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. జీపీఎస్‌తో ఉద్యోగస్థులు సంతృప్తిగా లేరని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాజస్థాన్ లాంటి రాష్ట్రాల్లో పాత పెన్షన్ పాలసీ అమల్లో ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీకి ఉద్యోగులు కచ్చితంగా బుద్ధి చెబుతారన్నారు. కార్యక్రమంలో కార్మిక నాయకులు రాష్ట్ర కార్యదర్శి పెనుబాల విక్కి, టాక్సీ యూనియన్ నగర అధ్యక్షుడు హబీబుల్లా, రాజశేఖర్, సుబ్బ రాయుడు పాల్గొన్నారు.

## వీఆర్వో వెంకటేష్‌కు సీనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి

కలికిరి, అక్టోబరు 21, ప్రభాతవార్త:



మదనపల్లె హెచ్ఎన్ఎస్ఎస్ శాఖలో వీఆర్వోగా విధులు నిర్వహిస్తున్న నంద్యాల వెంకటేశ్వర్లకు ప్రభుత్వం సీనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నంద్యాల వెంకటేశ్వరయ్య 1992లో వీఆర్‌ఏగా రెవెన్యూ శాఖలో చేరారు. 2008లో విఆర్ఓగా పదోన్నతి లభించి ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని పలు మండలాల్లో వీఆర్వోగా విధులు నిర్వహించి ప్రజలకు, రైతులకు సేవలందించారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం వీఆర్వోగా విదులు నిర్వహిస్తున్న నంద్యాల వెంకటేశ్వరయ్యకు సీనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి కల్పించి మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో విధులు అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వరయ్య శనివారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీనియర్ అసిస్టెంట్‌గా ప్రజలకు, రైతులకు మరింత ఎక్కువ సేవలు అందిస్తానన్నారు.

## కలికిరిలో ఘనంగా పోలీసుల సంస్మరణ దినోత్సవం



కలికిరి, అక్టోబరు 21, ప్రభాతవార్త:

కలికిరిలో శనివారం ఎస్సై ఎస్.కె.రహీముల్లా ఆధ్వర్యంలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్ నుంచి కలికిరి క్రాస్ రోడ్డు, సీబీ రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు. పోలీసు అమరవీరులకు జోహార్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై రహీముల్లా మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో తమ ప్రాణాలు కోల్పోయిన పోలీసులు ఎందరో అమరవీరులైనారని వారి త్యాగాలు స్మరించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై మధుసూదనాచారి, హెడ్‌కానిస్టేబుళ్లు రాజేంద్రప్రసాద్, కొండప్ప, మనోహర్, కానిస్టేబుళ్లు, హోంగార్డులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట

### ఎమ్మెల్యే నవాజ్‌బాషా



మదనపల్లె, అక్టోబర్ 21 ప్రభాతవార్త :

ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే నవాజ్ బాషా తెలిపారు. శనివారం రూరల్ మండలంలోని సిటిఎం క్రాస్‌రోడ్డు, పట్టణంలోని ఎస్‌బిఐ కాలనీలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ప్రతి ఇంటిలో ప్రజలు ఆరోగ్యవంతులుగా ఉండాలని ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టామన్నారు. ఈ వైద్యక్యాంపుల్లో అనారోగ్యానికి గురైన వారికి పరీక్షలు నిర్వహించి మెరుగైన ఆరోగ్యం కోసం మందులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఇంటింటా సర్వే నిర్వహించి వైద్యక్యాంపులకు తీసుకురావడం జరిగిందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ప్రజా ఆరోగ్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజలు జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యూట్రిన్ స్టాల్స్‌ను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ప్రమీల, సిటిఎం సర్పంచ్ ఈశ్వరమ్మ, కౌన్సిలర్ భానుప్రసాద్, మార్కెట్‌యార్డు డైరెక్టర్ తట్టి శ్రీనివాసులురెడ్డి, ఎంపిడిఓ భానుప్రసాద్, వైద్యులు సునిత, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదిత్య కళాశాలలో ఘనంగా ప్రెషర్స్‌డే

### అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

మదనపల్లె, అక్టోబర్ 21 ప్రభాతవార్త :



పట్టణ సమీపంలోని పుంగనూరు రోడ్డులో ఉన్న ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ప్రెషర్స్‌డే సెలబ్రేషన్ ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా విచ్చేసిన మథర్ థేరిస్సా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.లక్ష్మీకాంతరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో క్రమశిక్షణ కలిగిన ఇంజనీరింగ్ కళాశాలలో ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ఒక్కటని కొనియడారు. ప్రతి విద్యార్థి బాగా చదువుకొని ఉన్నత శిఖరలను అదిరోహించాలన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆశయ సాధన కోసం విద్యార్థులు కృషి చేయాలన్నారు. నైపుణ్యతతో కూడిన విద్యను అభ్యసించి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి బావితరాలు ఆదర్శంగా నిలవాలన్నారు. కళాశాలలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరింపచేశాయి. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.కార్యక్రమంలో అధ్యక్షులు ఎన్.నాగమల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ సతీష్‌బాబు,అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## పోరుమామిళ్ల ఘనంగా దసరా ఉత్సవాలు

పోరుమామిళ్ల, అక్టోబర్ 21 ప్రభాతవార్త :



పోరుమామిళ్లలోని దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ప్రతిరోజు అమ్మవారిశాలలోని అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నారు. ఆలయ ప్రాంగణం చుట్టూ ఏర్పాటు చేసిన విద్యుదీపాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. అమ్మవారిని దర్శించుకునే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆయా ఆలయాల కమిటిల వారు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. అలాగే పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

## సిఎం సహాయనిధిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి

రాజంపేట అర్బన్, అక్టోబరు 21 ప్రభాతవార్త



అనారోగ్య పరిస్థితులతో ఆర్థికంగా ఇబ్బందిపడేవారికి సిఎం సహాయనిధి వరంలాంటిదని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. శనివారం రాజంపేట, సుండుపల్లె, వీరబల్లె మండలాల్లో సిఎం సహాయనిధి చెక్కులను ఆయన బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం సహాయనిధికి అవసరమైన పత్రాలను, బిల్లులను సమర్పిస్తే ముఖ్యమంత్రితో మాట్లాడి ఆర్థికసాయం అందేలా చూస్తామ న్నారు.కార్యక్రమంలో రాజంపేట వైసిపి నేతలు పసుపులేటి సుధాకర్, ప్రద్వీపరెడ్డి, సుండుపల్లె నేతలు రామస్వామిరెడ్డి, వీరబల్లె నేతలు గాలివీటి రాజేంద్రనా థ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హైవే అలైన్‌మెంటుకు విరుద్ధంగా చేస్తే పోరాటం

మదనపల్లె, అక్టోబర్ 21 ప్రభాతవార్త :

జాతీయ రహదారి విస్తరణలో అలైన్‌మెంటుకు విరుద్ధంగా మలుపులు తిప్పితే ప్రజాపోరాటం తప్పదని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మురళి హెచ్చరించారు. శనివారం సిపిఐ ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మచెరువుమిట్ట నుంచి అంగళ్ళు వరకు ప్రమాదకర మలుపులు ఉన్నాయని జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా మలుపులు తొలగించడానికిచర్యలు చేపట్టాలన్నారు. విస్తరణలో భూమి కోల్పోయిన వారందరికి ప్రభుత్వం పరిహారం ఇచ్చి నిర్మాణం చేపట్టడానికి అలైన్‌మెంటు ఇచ్చారన్నారు. అయితే అమ్మచెరువుమిట్ట డౌన్‌లో రహదారి మలుపుతిప్పి గతంలో ఉన్న పాతరోడ్డును వదిలివేసి రహదారి నిర్మాణం చేపడుతున్నారన్నారని అన్నారు. ఈప్రాంతంలో ఇదివరకే అనేక ప్రమాదాలు జరిగాయన్నారు. అలైన్‌మెంటు ప్రకారమే జాతీయ రహదారి చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాస్కర్, సూరి, దేవ, తిరుమల, రెడ్డప్ప, బాలా వెంకటేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పవన్‌కళ్యాణ్‌చే మహేష్‌కు నియామకపు పత్రం అందజేత

మదనపల్లె, అక్టోబర్ 21 ప్రభాతవార్త :



జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ చేతుల మీదుగా డాక్టర్ మైఫోర్స్ మహేష్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియామకపు పత్రం అందుకొన్నారు. రెండు రోజుల క్రితం పార్టీ కేంద్ర కార్యాలయంలో నియామకపు పత్రం అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి మైఫోర్స్ మహేష్ ప్రతి కార్యక్రమాన్ని ప్రజల వద్దకు తీసుకువెళ్ళి పార్టీకి చేసిన సేవలు గుర్తించి రాష్ట్రస్థాయి పదవి ఇచ్చారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి, జనసేన కూటమి అధికారంలోకి వచ్చి వైకాపా రాక్షస పాలనను అంతం అందించాలని తెలిపారు. తనకు ఈ పదవి రావడం పట్ల పార్టీ అధ్యక్షులకు, పిఎస్ ఛైర్మెన్ నాదేండ్ల మనోహర్‌కు అభినందనలు తెలిపారు.

## జర్మనీ యూనివర్శిటీ నుంచి డాక్టరేట్ పొందిన ఇందాదుల్లా




పీలేరు, అక్టోబరు 21 ప్రభాతవార్తః

రాష్ట్ర నూర్‌బాసా దూదేకుల వర్కింగ్ ప్రెసిడెంట్ ఇందాదుల్లా సేవలు గుర్తించి జర్మన్ యూనివర్శిటీ యాజమాన్యం చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ పొందారు. భూషణ్ క్రిస్టియన్ యూనివర్శిటీ ఫారిన్ స్టడీస్ వారు కోయంబత్తూరు సీఏజీ ఫ్రైడ్‌లో జరిగిన కార్యక్రమంలో ఇందాదుల్లా చేసిన సామాజిక సేవలు కార్యక్రమాలు గుర్తించి గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారన్నారు. ఇందాదుల్లా చరవాణి ద్వారా తమ కుటుంబ సభ్యులకు తెలియజేశారు. ఈసందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ నేను చేసిన సేవలకు గౌరవ డాక్టరేట్ పొందడం నన్ను ఈస్థాయికి తీసుకురావడం ఆనందంగా ఉందని మరెన్నో సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుడుతానన్నారు.

## వ్యాధి నిరోధక టీకాలు శిశువులకు శ్రీరామరక్ష

### డీఐఓ ఉషశ్రీ



పీలేరు, అక్టోబరు 21 ప్రభాతవార్తః

వ్యాధి నిరోధక టీకాలు వేసుకోవడం వలన కలిగే ప్రయోజనాలు, ప్రతి తల్లికి తెలిసినప్పుడే సంపూర్ణ ఫలితాలు ఉంటాయని జిల్లా వ్యాధి నిరోధక టీకాలు అధికారిణి డాక్టర్ ఉషశ్రీ తెలిపారు. శనివారం డాక్టర్ ఉషశ్రీ పట్టణంలోని చెన్నారెడ్డివీధిలో నిర్వహిస్తున్న వ్యాధినిరోధక టీకాల కార్యక్రమాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీచేసి రికార్డులను పరిశీలించారు. తదుపరి సిబ్బందికి, తల్లులకు సూచనలు సలహాలు ఇస్తూ నేడు మాతా శిశుమరణాలు తగ్గడానికి ప్రధాన కారణం వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమం ఒకటని, క్షయ, పోలాయో, కామెర్లు, కంఠసర్పి, కోరింతదగ్గు, దనుర్వాతం, మొదడు వాపు, నిమోనియా, తట్టు, రుబేల్లా, అంధత్వం, తదితర భయంకరమైన వ్యాధులు ఈటీకాలతో నిర్మూలించవచ్చునని వివరించారు.వారికి ఇచ్చిన టీకా ఏమిటి, ఏ టీకా ఏ వ్యాధి రాకుండా అరికడుతుంది, తదుపరి టీకాలు ఎప్పుడు వేస్తారు. కార్డు జాగ్రత్తగా ఉంచుకోవాల్సిన అవసరం డాక్టర్ ఉషశ్రీ పిల్లల తల్లులకు సూచించారు. అనంతరం రికార్డులను పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో శ్రీనివాసులు, ఏఎన్ఎం విజయకుమారి, ఆయేషా, సీహెచ్ఓ, ఆశ కార్యకర్తలు తల్లులు పాల్గొన్నారు.

## సరస్వతీ అలంకారంలో వాసాహి కన్యకా పరమేశ్వరీ

చిన్నమండెం, అక్టోబర్ 21(ప్రభాతవార్త):



మండల కేంద్రంలోని ఆర్యవైశ్యబజారులో వెలసిన వాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారికి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం వివిధ రకాల పుష్పాలతో సరస్వతీ అలంకారం తీర్చిదిద్దారు. అభిషేకం మరియు సాయంకాలం 6 గంటలకు అమ్మవారికి కుంకుమార్చన చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు, భక్తులు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు.

## లలితాదేవి అలంకరణలో శ్రీశ్రీశ్రీ రౌద్రాల అంకాళమ్మ తల్లి

పీలేరు, అక్టోబరు 21 ప్రభాతవార్తః



స్థానిక ప్రభుతాసుపత్రి ఆవరణంలో వెలసిన శ్రీశ్రీశ్రీ రౌద్రాల అంకాళమ్మ తల్లిని ఆలయ అర్చకులు కష్ణస్వామి, ఆంజినేయులు సరస్వతీదేవి అలంకరణచేసి అభిషేకాలు అర్చనలు అనంతరం ప్రత్యేక పూజలు చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ ఛైర్మన్ మాధవరం భాస్కర్ రెడ్డి, కార్యనిర్వహణాధికారి రవీంద్రరాజు భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి కపకు పాత్రులైనారు.

## మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



పీలేరు, అక్టోబరు 21 ప్రభాతవార్తః

మండలంలోని యర్రగుంటపల్లె పంచాయతీ మారం రెడ్డిగారిపల్లెకు చెందిన చంద్రారెడ్డి రెండు రోజులు క్రితం ఆటో నగర్ వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న పీలేరు ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి శనివారం వారి స్వగ్రామానికి చేరుకుని మతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ దండు జగన్‌మోహన్‌రెడ్డి, సర్పంచి చంద్రారెడ్డి, ఎంపీటీసీ అమరనాథరెడ్డి, నాయకులు బాలం నరేంద్రరెడ్డి, హబీబ్‌బాషా, షఫీ పాల్గొన్నారు.

## ఉరుసు ఆహ్వాన పత్రికలు ఆవిష్కరణ



ములకల చెరువు, అక్టోబరు 21, ప్రభాతవార్త:

ములకల చెరువు మండల కేంద్రంలో జరిగే హజరత్ మహబూబ్ సుభహాని ఉరుసు ఆహ్వాన గోడ పత్రికలను శనివారం దర్గా వద్ద దర్గా కమిటీ అధ్యక్షులు అగ్రహారం కాలేశా ఆధ్వర్యంలో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దర్గా కమిటీ అధ్యక్షులు మాట్లాడుతూ 15వ సంవత్సరం ఉరుసు ఉత్సవాలు 28వ తేదీన దీపోత్సవం 29న గంధోత్సవం, 30న ఉరుసు ఖవాలీ పోటీలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జహీర్, రఫీ, కార్యదర్శి మహమ్మద్, మెకానిక్ మస్తాన్, ఇంతియాజ్, అష్రఫ్, గౌస్, వినయ్, వల్లీ, ఖలీల్, బావాజీ, దర్గా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## టెండర్ దారులకు స్థలం కేటాయింపు



ములకల చెరువు, అక్టోబరు 21, ప్రభాతవార్త:

ములకల చెరువు మండల కేంద్రంలోని స్థానిక ఆర్టీసీ బస్టాండు ఆవరణలో శనివారం మదనపల్లి-1 ఆర్టీసీ బస్టాండులో రూముల కొరకు టెండర్ వేసుకున్న టెండరుదారులకు ట్రాఫిక్ సూపర్‌వైజర్ డి.గంగన్న ఆధ్వర్యంలో వారికి కేటాయించిన స్థలాలను ఆర్టీసీ ఇంజినీరింగ్ సిబ్బంది కొలతలు చూపించి వారికి స్థలాలను అప్పగించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది రిజ్వాన్, బేగ్, సిద్దనాగులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ భవతో దీర్ఘయువు పొందండి

### - మెడికల్ ఆఫీసర్ వెంకటరామయ్య

తంబళ్లపల్లె, అక్టోబరు 21, ప్రభాతవార్త:

ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భవ కార్యక్రమం ద్వారా ప్రజలు వైద్య సేవలు పొంది దీర్ఘాయువు పొందాలని మెడికల్ ఆఫీసర్ వెంకటరామయ్య పిలుపునిచ్చారు. ప్రతి శనివారం జరిగే ఆయుష్మాన్ భవ వైద్య సేవలకు సుమారు 250 మంది రోగులు హాజరయ్యారు. వారికి మెడికల్ ఆఫీసర్ వెంకటారామయ్యతో పాటు గైనకాలజిస్ట్ డా.తేజస్వీ రోగులకు పలు రకాల రక్తపరీక్షలు చేయించి వైద్య సేవలు అందించారు. 32 మంది రోగులకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రిలోని నర్సులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయస్థాయి టెక్నికల్ సింపోసియంలో మిట్స్ విద్యార్థుల ప్రతిభ



కురబలకోట, అక్టోబర్ 21 ప్రభాతవార్త :

కురబలకోట మండలం అంగళ్ళుకు సమీపాన ఉన్న మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలోని విద్యార్థులు చెన్నైలోని సవేత యూనివర్శిటిలో జరిగిన జాతీయస్థాయి టెక్నికల్ సింపోసియంలో ప్రతిభ కనపరిచినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. కళాశాలలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో మూడవ సంవత్సరం చదువుతున్న సాహితి, పూజిత, దోరణిలు జాతీయస్తాయి టెక్నికల్ సింపోసియంలో ప్రతిభ కనపరిచి మొదటి బహుమతి పొందినట్లు తెలిపారు. ఈ పరిశోదనల్లో మెషిన్‌లెర్నింగ్‌పై ఇచ్చిన పత్రవివరణ పోటీలలో ఈ బహుమతి లభించినట్లు తెలిపారు. గెలుపొందిన విద్యార్థులనుకళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్‌చౌదరి, ఈడి కీర్తి నాదేళ్ళ, విభాగాదిపలుతు డాక్టరు కుసుమ, అధ్యాపకులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## తెదేపా కేంద్ర కార్యాలయ విస్తత స్థాయి సమావేశంలో జాతీయ నేత నల్లారి

పీలేరు, అక్టోబరు 21 ప్రభాతవార్తః



విజయవాడలోని తెదేపా కేంద్ర కార్యాలయ ఎన్టీఆర్ భవన్‌లో మాజీ మంత్రి యువనేత నారా లోకేష్ అధ్యక్షతన తెదేపా విస్తతస్థాయి సమావేశం జరిగింది. ఈసమావేశానికి తెదేపా జాతీయ కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ బాద్యులు నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర స్థాయిలో తెదేపా నేతలు, ఇన్‌చార్జిలు ప్రముఖులు పాల్గొన్నారు. తెదేపా అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టు విషయాన్ని క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేవిధంగా చర్చలు కొనాసాగాయి. తెదేపా శ్రేణుల్ని ఎన్నికలకు సిద్ధం చేయటంలో చర్చలు బేటి సంతరించుకుంది. అక్రమంలోనే చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి "నిజం గెలవాలి""" పేరిట బస్సు యాత్రపై చర్చలు జరిగాయి. చంద్రబాబు అరెస్టుతో ఆగిన కార్యక్రమాలు నారా లోకేష్ పునరుద్దరణ చేయుటకు బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం లోకేష్ కొనసాగించనున్నట్లు చర్చలు జరిపారు. ఓటరు వెరిఫికేషన్, పార్టీ బలోపేతానికి పలు కార్యక్రమాలపై చర్చలు జరిగాయి.

## జేసీఎస్ క్లస్టర్ 1 ఇన్‌ఛార్జిగా పార్నపల్లె కిషోర్

పులివెందుల, అక్టోబరు 21, ప్రభాతవార్త :



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పులివెందుల మున్సిపల్ జగనన్న క్లస్టర్ సారథి1 ఇన్‌ఛార్జిగా కౌన్సిలరు పార్నపల్లె కిషోర్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనకు ఇచ్చిన పదవి బాధ్యతలను నెరవేర్చుతానని తెలిపారు.

## జనసేన వీరమహిళలకు చీరలు పంపిణీ

రాజంపేట అర్బన్, అక్టోబరు 21 ప్రభాతవార్త



దసరా ఉత్సవాలను పురస్కరించుకుని జనసేనలో క్రియాశీలకంగా పనిచేస్తున్న వీర మహిళలకు రాజంపేట అసెంబ్లి ఇన్‌ఛార్జి మలిశెట్టి వెంకటరమణ చీరల పంపిణీని చేపట్టారు. పార్టీ కార్యాలయంలో జనసేన మహిళా నేతలకు పోలిశెట్టి శ్రీనివాసులు జనసేన చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శి రాకాల రామ య్య, ఆచారి, రజిత, శిరీషాలు చీరలు పంపిణీ చేశారు.

## మెకానిక్ షెడ్లలో మగ్గుతున్న బాల కార్మికులు

ములకల చెరువు, అక్టోబరు 21, ప్రభాతవార్త:



మండల కేంద్రమైన ములకల చెరువులో పలు మెకానిక్ షెడ్లలో, చికెన్ సెంటర్లలో బాల కార్మికులు మగ్గుతున్నారు. వీరి శ్రమను ఆసరాగా తీసుకొని యజమా నులు సొమ్ము చేసుకుంటున్నారు. బాల కార్మికులను పనిలో పెట్టుకొని చాకిరీ చేయించుకుంటు యజమానులు దర్జాగా వారి సొంత పనులు చూసుకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ విషయమై పలుమార్లు పత్రికల్లో కథనాలు వచ్చినా చైల్డ్ లేబర్ అధికారులు ఏమాత్రం స్పందించలేదు. సంబంధిత అధికారులు స్పందించి బాలకార్మికులలో వెలుగు నింపాలని పలువురు కోరుతున్నారు.

## బిజెపి జిల్లా కార్యదర్శికి ఘన సన్మానం



మదనపల్లె, అక్టోబర్ 21 ప్రభాతవార్త :

భారతీయ జనతాపార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎల్లంపల్లి ప్రశాంత్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆర్యవైశ్య కన్యకాపరమేశ్వరి ఆలయం నందు ఘనంగా సన్మానించారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎల్లంపల్లి ప్రశాంత్ మాట్లాడుతూ ఆర్యవైశ్యులు దేశంలో ఆర్థిక భారతీయసంస్కృతి, సాంప్రదాయ విలువ ప్రగతికి కృషి చేస్తారని కొనియాడారు. బిజెపి ప్రపంచ శక్తిగా దేశాన్ని మలచు ప్రక్రియనందు తమ వంతుగా కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్యంసంఘం అధ్యక్షులు ఓంప్రకాష్, సెక్రటరీ దేవతాసతీష్, కోశాధికారి గిరిధర్, ఆర్యవైశ్య యువజన సంఘం జిల్లా అధ్యక్షులు రూపేష్ తదితరులు పాల్గొన్నారు.

## జయంతి ఎక్స్‌ప్రెస్‌కు రాజంపేటలో స్టాపింగ్

### బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్



రాజంపేట అర్బన్, అక్టోబరు 21 ప్రభాతవార్త

ముంబై - కన్యాకుమారి మధ్య తిరిగే జయంతి జనాత ఎక్స్‌ప్రెస్ ఎట్టకేలకు రాజంపేటలో స్టాపింగ్ కల్పిస్తూ రైల్వేబోర్డు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్ శనివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈనెల 9న కేంద్ర రైల్వేమంత్రి అశ్వినివైష్టవ్‌ను కలిసి పార్లమెంట్ నియోజకవర్గ కేంద్రమైన రాజంపేటలో జయంతి ఎక్స్‌ప్రెస్‌ను నిలుపుదల చేయాలని వినతిపత్రం ఇచ్చామన్నారు. ప్రతి సంవత్సరం వేలాదిమంది అయ్యప్ప భక్తులతో పాటు గల్ఫ్‌కు వెళ్లే ప్రయాణికులు, నిమ్మకాయల వ్యాపారులకు జయంతి ఎక్స్‌ప్రెస్ ఎంతో అనుకూలంగా ఉండేదన్నారు. మూడేళ్ల క్రితం కరోనా సమయంలో ఈ రైలుకు రాజంపేట స్టాపింగ్ తీసివేశారని, పునరుద్ధరించాలని కోరడం జరిగిందన్నారు. అనంతరం రైల్వేమంత్రి రాజంపేటలో జయంతి ఎక్స్‌ప్రెస్ రైలును నిలిపేలా రైల్వే ఉన్నతాధికారులను ఆదేశించారన్నారు. రాజంపేట నియోజకవర్గ ప్రజల తరపున కేంద్రమంత్రికి సాయిలోకేష్ కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో మైనార్టీమోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు షబ్బీర్‌అహ్మద్, జిల్లా ప్రధాన కార్యదర్శి పి.క్రిష్ణయాదవ్, ఎబివిపి నేత గుణవర్మ, తోట రామయ్య, తోట నీరజ్‌కుమార్ పాల్గొన్నారు.

## సరస్వతీ అలంకరణలో అమ్మవారు

గోపవరం,అక్టోబర్ 21 ప్రభాతవార్త;



సరస్వతీ అలంకరణలో శ్రీ సిద్దమ్మ తల్లి శనివారం భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ నిర్వాహకులు సిద్దేశ్వరప్రసాదు,ధర్మపత్ని రాగసుదాల ఆద్వర్యంలో శనివారం వైభవంగా దశరా ఉత్సవాలను నిర్వహించారు.కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు తీర్ద ప్రసాదాలను అందచేసారు. ఈ ఉత్సవాలలో ప్రతి ఒక్కరూ పాల్గొని అమ్మ వారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

## ఉత్సవాల అలంకరణలో అమ్మవారు

రామసముద్రం, అక్టోబర్ 21 ప్రభాతవార్త :



మండలంలోని పలు ఆలయాలో దసరా ఉత్సవాలు సందర్భంగా భక్తులు తరలివస్తున్నాయి. ఆర్‌నడింపల్లె పంచాయితీ శ్రీరాములపల్లె గ్రామంలో శనివారం అనమ్మవారికి దుర్గాదేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, భక్తులకు స్తానిక సర్పంచ్ ఆదినారాయణ దంపతులు పూజలు నిర్వహించారు. అదే విధంగా గ్రామంలో వెలసిన శ్రీచౌడేశ్వరీదేవి అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహంచారు. మండలంలోని గంపనపల్లె, కొండూరు, గుంతలపేటలోని చౌడేశ్వరీదేవి, కన్యకాపరమేశ్వరీ, తిరుమలరెడ్డివారిపల్లెలోని మారెమ్మ ఆలయంలో పలు రకాల పుష్పాలతో అమ్మవారిని పూజలు చేశారు. దశరా ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేక అలంకరణలు చేసి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు.

# అష్ట లక్ష్మీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు

**–అమ్మవారికి గాజులతో ప్రత్యేక అలంకరణ**

**బద్వేలు అర్బన్, అక్టోబర్ 21 ప్రభాతవార్త :**



పట్టణంలోని పోరుమామిళ్ల రోడ్డులో వెలసిన శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయంలో శనివారం అష్టలక్ష్మీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ కమిటి ధర్మకర్త ప్రొద్దుటూరు కిశోర్‌కుమార్, అధ్యక్షులు దేవతి సురేంద్ర, సెక్రటరీ ఇమ్మడిశెట్టి సత్యనారాయణ, జాయింట్ సెక్రటరీలు



చిప్పగిరి ఆంజనేయులు, దేవతి సుధాకర్, ట్రెజరర్ దేవతి మల్లికార్జున, వైస్ ప్రెసిడెంట్లు ఓబుళశెట్టి చిన్న సుబ్బరాయుడు, తిరువీధి లక్ష్మణరావు, వడ్లపూటి నాగభూషణం, యువజనసంఘం అధ్యక్షులు చిన్ని సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ సాయి కార్తీక్, గౌరవాధ్యక్షులు పత్తి సాయి పవన్, అడ్వయిజర్ మిట్టా సాయికుమార్, కొప్పరపు తరుణ్, ట్రెజరర్ ఒరుగంటి సాహస్ మిత్ర తో పాటు పలువురు కమిటి సభ్యులు వేదపండితులు ఒరుగంటి సీతారామశాస్త్రి, ప్రసాద్(అప్పి) తో పాటు పలువురి ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకం, సహస్రనామార్చనతో పాటు పలు రకాల విశేష పూజలు నిర్వహించారు. అనంతరం రాత్రి కి అష్టలక్ష్మీదేవి అలంకారంలో అమ్మవారు భక్తులకుదర్శనమిచ్చారు. ప్రత్యేక ఉభయదాతలుగా ప్రొద్దుటూరు కిశోర్‌కుమార్, సతీమణి రాజేశ్వరి , కుమారుడు సాయికార్తీక్, కుమార్తె అమృతవల్లి కుటుంబ సభ్యులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక ఉభయాలలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు పీవీఎన్ .ప్రసాద్, సతీమణి రమాదేవి, వ్యవసాయ మార్కెట్‌యార్డుడైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, సతీమణి వసంతలక్ష్మి, మెంటా సాయి, యల్లనూరి వెంకటరమణ, బెస్తమళ్ల వెంకటేశ్వర్లు, చలపాటి రవి, పాటు పలువురు ఉభయదారులకు విశేష పూజలు నిర్వహించి వారికి ప్రసాదాలతో పాటు ప్రత్యేక వస్తువులను అందజేయడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ప్రత్యేక తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

**ఎంపిడిఒ శివరామిరెడ్డి**

**చిట్వేలి, అక్టోబరు 21 ప్రభాతవార్త**



ప్రజా సమస్యలను ప్రజలకు వెంటనే పరిష్కరించేదిశగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమం జిల్లా మెజిస్ట్రేట్, కలెక్టర్ గిరీషా ఆధ్వర్యంలో చిట్వేలి జిల్లా ఉన్నతపాఠశాల ప్రాంగణంలో అక్టోబరు 27న శుక్రవారం ఉదయం 9.30 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ శివరామిరెడ్డి పత్రికా ప్రకటనలో తెలిపారు. వాలంటీర్‌లు తమ పరిధిలోని కుటుంబీకులకు ఈ విషయాన్ని తెలియపరిచేటట్లు గ్రామ కార్యదర్శులు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. అర్జీలను ఇచ్చే బాధితులు తమ ఆధార్‌కార్డు అనుసంధానంతో ఉన్న మొబైల్ నంబరు ఇవ్వాలని అన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్ని కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఒ కోరారు.

# శ్రీవారికి విశేష పూజలు

**బద్వేలు అర్బన్, అక్టోబర్ 21 ప్రభాతవార్త :**



పట్టణంలోని సిద్దవటం రోడ్డులో వెలసిన శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి, అభయాంజనేయ స్వామి దేవాలయంలో శనివారం ఆలయ పూజారి వీరేశాచార్యులు ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకం, కుంకుమార్చనతో పాటు పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిషేకం ఉభయదాతలుగా పబ్బతి సత్యనారాయణ సతీమణి శ్రీదేవి, లక్ష్మినారాయణరెడ్డి సతీమణి స్వర్ణలత, కొనతాలపల్లె శ్రీనివాసులు సతీమణి వెంకటలక్ష్మి, వెంకటసురేష్ సతీమణి అనుష, బొమ్మిడాయల ఆదినారాయణ సతీమణి సౌజన్య కుటుంబ సభ్యులకు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ మాడపూరు రమణ, పలువురు భక్తులు పాల్గొన్నారు.









# అసైన్‌మెంట్‌లో అర్హత గల ప్రతి పేదవాడికి భూ పంపిణీ

**– మండల సమావేశంలో ఎంపీపీ ఆవుల నాగలక్ష్మీ**



**సంబేపల్లె, అక్టోబరు 21, ప్రభాతవార్త:**

అసైన్‌మెంట్‌లో అర్హత గల ప్రతి పేదవాడిని గుర్తించి భూ పంపిణీ చేయనున్నట్లు మండల అధ్యక్షురాలు ఆవుల నాగశ్రీలక్ష్మీ తెలిపారు. ఎంపీపీ అధ్యక్షతన శనివారం ఎంపీడీవో సభా భవనంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా అసైన్‌మెంట్ కమిటీ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే సీఎం జగన్ ప్రజల ఇబ్బందులు గుర్తించి అసైన్ ద్వారా భూ పంపిణఈ చేస్తున్నారన్నారు. వ్యవసాయశాఖాధికారి మాట్లాడుతూ ఈ ఏడాది అన్నమయ్య జిల్లాలో 25 మండలాలను కరవు మండలాలుగా ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలిఎపారు. తహసీల్దార్ మాట్లాడుతూ అసైన్‌మెంట్ కమిటీలో మొదటి విడతలో 277 మంది రైతులకు పట్టాలు ఇవ్వనున్నట్లు తెలిఎపారు. ఎంపీటీసీ మీసాల భాగ్యమ్మ మాట్లాడారు. సొంత గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కరించలేకపోతున్నామని ప్రజల వద్దకు ఓట్ల కోసం ఎలా వెళ్లాలన్నారు. రౌతుకుంట గ్రామంలో విలేజ్ హెల్త్ క్లినిక్ రైతు బరోసా పనులు జరగకున్నా అడ్డుకుంటున్నారని పంచాయతీరాజ్ జేఏ ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి మరమ్మతులు చేపట్టిన భవాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి, జడ్పీటీసీ గొర్ల కవిత, ఎంపీడీవో నరసింహులు, తహసీల్దార్ మహేశ్వరి బాయ్, గొర్ల రమేష్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు పొత్తూరు రవీంద్రనాయుడు, సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్దలతో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి పూజలు

**గోపవరం, అక్టోబర్ 21 ప్రభాతవార్త;**



మండలంలోని వల్లెరవారిపల్లెకు సమీపంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి శనివారం భక్తి శ్రద్దలతో ప్రత్యేక పూజాభిషేకాలను నిర్వహించారు. పలు రకాలైన పూల మాలలతో చేసిన అలంకరణను కన్నుల పండుగగా భక్తులు దర్శించుకొన్నారు. ఈ ఆలయంలో వెలసిన శ్రీ నరసింహ స్వామిని దర్శించు కొంటున్న వారి సమస్యలు వెంటనే పరిస్కారం అవుతున్నాయి. ఆలయ పూజారి పెంచలయ్య అందించే సేవల పట్లా ప్రజలు ఆనందోత్సాహాలను వ్యక్తంచేస్తోన్నారు. స్వామి కార్యక్రమం వీడియో ద్వారా సుదూర ప్రాంతాలకు ప్రసారం అయింది. అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాదాలను పంపిణీ చేసారు. దాతల ఆర్థిక సహకారంతో ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం జరిగింది. గ్రహ దోషాలకు గురైన వారికోసం ప్రత్యేక పూజలను నిర్వహించారు.

# లలితాదేవి అలంకారంలో సర్వమంగళాదేవి అమ్మవారు

**లక్కిరెడ్డిపల్లె, అక్టోబరు 21, ప్రభాతవార్త:**



దసరా మహోత్సవ నవరాత్రులో భాగంగా శనివారం లలిత దేవి అలంకారంలో సర్వమంగళాదేవి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు కేసరి స్వామి అమ్మవారిని ప్రత్యేక అలంకరణ చేసి తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీహరిస్వామి ఆధ్వర్యంలో అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహించారు. 9రోజుల పాటు అమ్మవారు రోజుకో అలంకారంలో భక్తులకు దర్శనమిస్తుందని అర్చకులు శ్రీహరిస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సూర్యుడు నాయక్, సుధాకర్‌రెడ్డి, ఓబుల్‌రెడ్డి, సుదర్శన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# జమ్మిచెట్టుకు పూజలు చేసిన ఎమ్మెల్సీ డిసి



**పోరుమామిళ్ల, అక్టోబర్ 21 ప్రభాతవార్త :**

పోరుమామిళ్లలోని మల్లకత్తువ వద్ద శనివారం ఎమ్మెల్సీ డీసీ.గోవిందరెడ్డి పూజలు నిర్వహించారు. దసరా ఉత్సవాలలో భాగంగా ఆయన జమ్మిచెట్టు యొక్క విశిష్టతను తెలియజేస్తూ రాబోయే ఎన్నికలలో తమ వైసీపీ పార్టీ అత్యధిక ఓట్లతో మెజార్టీ సాధించాలని కోరుతూ పూజలు నిర్వహించారు. ఈయన వెంట ఎన్వీరాన్‌మెంట్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ గుబ్బా చంద్రశేకర్, ఆర్యవైశ్య అధ్యక్షులు గాజులపల్లి శ్రీనివాసులు, మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్ రమణారెడ్డి, మాజీ అధ్యక్షులు, ఆర్యవైశ్య కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# కల్యాణ... వైభోగమే



**కలికిరి, అక్టోబరు 21, ప్రభాతవార్త:**

కలికిరి పంచాయతీ చక్కెరవాండ్లపల్లెలో శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం గ్రామస్థుల ఆధ్వర్యంలో వైభవంగా జరిగింది. తిరుమల వెంకటేశ్వర బ్రహ్మోత్సవాలలో భాగంగా చక్కెరవాండ్లపల్లెలో ప్రతి ఏడాది వెంకటేశ్వర స్వామికి కల్యాణ మహోత్సవం గ్రామస్థులు ఘనంగా నిర్వహిస్తారు. ఇప్పటికే గ్రామంలో లక్షలాది రూపాయలు దాతల సహకారంతో గ్రామ పెద్దలు వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించి స్వామి వారి విగ్రహాలను ప్రతిష్ఠిం చారు. శనివారం వెంకటేశ్వరస్వామికి ఇష్టమైన దినం కావడంతో ఉదయం తెల్లవారుజామునే స్వామి వారికి అభిషేకం జరిపించి అనంతరం వెంకటేశ్వర స్వామికి కల్యాణ మహోత్సవం జరిపించారు. గ్రామంలో అన్నదాన కర్యక్ర మం చేపట్టారు. స్వామి వారి విగ్రహాన్ని పుష్పపల్లకిలో పురవీధులలో ఊరేగిం చారు. గ్రామస్థులు వెంకటేశ్వర స్వామికి పూజలు నిర్వహించి తమ మొక్కులు చెల్లించారు. దీంతో కల్యాణ మహోత్సవ కార్యక్రమం విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వంలో ప్రతి గడపకు సంక్షేమ పథకాల వెల్లువ



**పులివెందుల, అక్టోబరు 21, ప్రభాతవార్త :**

వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వంలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు వెల్లువలా అందుతున్నాయని పులివెందుల మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి అన్నారు. పులివెందులలోని సాయిబాబా ఆలయం, నగరిగుట్ట ప్రాంతాల్లో శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వైకాపా నాయకులు వెళ్లి వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వ హయాంలో ప్రజలకు జరిగిన మంచిని వివరించారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, వైఎస్ అవినాష్‌రెడ్డిలకు మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ వల్లెపు వరప్రసాద్, సివిల్ సప్లైస్ డైరెక్టరు హాల్‌గంగాధర్‌రెడ్డి, ఓతూరు రసూల్, వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జననేత మానసపుత్రిక.. జగనన్న ఆరోగ్య సురక్ష

**– జడ్పీటీసీ సభ్యుడు ఎం.రవికుమార్‌రెడ్డి**



**వేంపల్లె, అక్టోబరు 21, ప్రభాతవార్త :**

జననేత, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మానసపుత్రిక.. జగనన్న ఆరోగ్య సురక్ష అని జడ్పీటీసీ సభ్యుడు ఎం.రవికుమార్‌రెడ్డి కొనియాడారు. శనివారం వేంపల్లెలోని 7వ సచివాలయం పరిధిలోని జడ్పీ హైస్కూల్‌లో వైఎస్ఆర్‌సీపీ మండల కన్వీనరు కె.చంద్ర ఓబుళరెడ్డి, ఎంపీపీ లక్ష్మిగాయత్రి, ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రత్యేక వైద్య నిపుణులచే ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ పాలన అందరికీ ఆదర్శంగా నిలుస్తోందన్నారు. జనసంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలన, రామరాజ్యాన్ని తలపిస్తోందన్నారు. దివంగత వైఎస్ఆర్ పేద వర్గాల కోసం ఆరోగ్యశ్రీ, 108, 104 ద్వారా నాణ్యమైన, అధునాతనమైన, మెరుగైన వైద్యసేవలు అందించగా సీఎం జగన్ అందుకు అనుగుణంగా పేద ప్రజల ఆరోగ్యం పట్ల చిత్తశుద్ధితో జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజల వద్దకే ప్రత్యేక వైద్య నిపుణులచే మెరుగైన వైద్య సేవలు అందించడం శుభ పరిణామం అన్నారు. అలాగే జగనన్న కాలనీలో ఏర్పాటు చేసి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సొంతింటి కలను సాకారం చేశారన్నారు. ప్రతి ఒక్కరు సంక్షేమ ఫలాలు అందుకుని సుభిక్షంగా ఉండాలన్నదే సీఎం జగన్ లక్ష్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు చంద్రశేఖర్‌రెడ్డి, ఏవో సోమశేఖర్‌రెడ్డి, ఏపీఎండీసీ డైరెక్టరు సల్మా, ఎంపీటీసీ భారతి, వార్డు సభ్యుడు ముత్యాల ఆంజనేయులు, సచివాలయ ఉద్యోగులు, సచివాలయ కన్వీనర్లు ముత్యాల రమేష్‌బాబు, చిలకల ప్రసాద్, స్పెషలిస్టు వైద్యులు లక్ష్మిప్రియ, మమత ప్రియ, పూజిత, ఆనంద్, సిబ్బంది పాల్గొన్నారు.

# కోదండ రామాలయంలో శ్రీరామావతారం

**–వైభవంగా తోటోత్సవం**

**బద్వేలు అర్బన్, అక్టోబర్ 21 ప్రభాతవార్త :**



పట్టణంలోని అమ్మవారిశాల వీధిలో వెలసిన శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో శనివారం దసరా ఉత్సవాలను ఆలయ కమిటి అధ్యక్షులు పేర్ల జనార్థన్, సెక్రటరీ గుబ్బా వెంకటేశ్వర్లు , జాయింట్ సెక్రటరీ బచ్చునాగేశ్వరరావు, ట్రెజరర్ కొండపల్లి సాయికుమార్, ఉపాధ్యక్షులు తులసి సుబ్రమణ్యం, గౌరవా



ధ్యక్షులు కొండపల్లి సుబ్బారావు, సలహాదారులు నూకల రెడ్డెయ్యతో పాటు వివిధ కమిటి సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకం, సహస్ర నామార్చన నిర్వహించారు. అనంతరం రాత్రి ఆలయంలో శ్రీరామావతారం అలంకారంలో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. పలువురు ఉభయదాతలుగా వ్యవసాయ మార్కెట్‌యార్డు మాజీ డైరెక్టర్ కనమర్లపూటి ప్రసాద్ సతీమణి శ్రీదేవి కుటుంబ సభ్యులకు స్వామివారి సన్నిధిలో పలు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు మదక్లపల్లె సత్యం, సగళా నాగరాజ, బ్రహ్మదండు వెంకటసుబ్బయ్య, యలకంటి సుబ్బరాయుడు, సతీష్, వల్లంకొండు సత్యనారాయణ, చాటకొండు సుబ్బారావు, పబ్బతి సత్యనారాయణ, కొలిశెట్టి శివప్రసాద్‌రావు పలువురు పాల్గొన్నారు.

# శ్రీ రాజరాజేశ్వరీదేవి అలంకరణలో అమ్మవారు

**మదనపల్లె, అక్టోబర్ 21 ప్రభాతవార్త :**



పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ ఆలయంలో అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరీదేవి అలంకరణలో పూజలు అందుకొన్నారు. దశరా మహోత్సవాల సందర్భంగా ఏడు రోజులుగా జరుగుతున్న అమ్మవారి వారోత్సవాలు శనివారం వైభవంగా జరిగాయి. మహిళలు అధికసంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్యసంఘం అధ్యక్షులు ఓంప్రకాష్, ఉపాధ్యక్షులు దేవతాసతీష్, కోశాధికారి గిరిధర్, ఉపాధ్యక్షులు నవీన్, క్రిష్ణమూర్తి, ప్రవీణ్‌కుమార్‌లు ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఉభయదారులుగా పట్టణంలోని హోల్‌సేల్, రీటైల్ మెడికల్స్ యజమానులు వ్యవహరించారు. ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి ఘనంగా పూజలు జరిగాయి. అదే విధంగా నీరుగట్టువారిపల్లెలోని చౌడేశ్వరీ ఆలయంలో అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. పలువురు భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనపగుట్ట సమీపంలోని అభయ లక్ష్మీనరసింహాస్వామి ఆలయంలో కూడా దసరా ఉత్సవాలు వైభవంగా జరిగాయి.

# సుండువారిపల్లెలో వేంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవం



**రాజంపేట అర్బన్, అక్టోబరు 21 ప్రభాతవార్త**

మండలంలోని సుండువారిపల్లెలో శనివారం శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. కళ్యాణోత్సవానికి మిట్టమీదపల్లె, సుండువారిపల్లె, కొల్లావారిపల్లె, మేకవారిపల్లె, సింగనవారిపల్లె పరిసర గ్రామాల నుంచి వేలాదిగా భక్తులు కళ్యాణానికి తరలివచ్చారు. కళ్యాణోత్సవాన్ని పురోహితులు శాస్త్రోక్తంగా వేదమంత్రోచ్చరణల మధ్య నిర్వహించారు. కళ్యాణాన్ని రోళ్లమడుగుకు చెందిన సల్లపనేని వెంకటేశ్వర్లునాయుడు దంపతుల సహకారంతో నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సుండువారిపల్లె గ్రామ పెద్దలు, ఆలయ పెద్దలు పాల్గొన్నారు.

# మీనాక్షిమాత పాహిమాం... పాహిమాం...



**రాజంపేట అర్బన్, అక్టోబరు 21 ప్రభాతవార్త**

దసరా ఉత్సవాల్లో భాగంగా రాజంపేటలో ఆరో రోజు అమ్మవారిశాలలో మీనాక్షిదేవిగా వాసవిమాత భక్తులకు దర్శనమిచ్చారు. తెల్లవారుజామునే పంచామృతాభిషేకాలతో అమ్మవారిని అభిషేకించారు. అనంతరం భక్తులకు దర్శన ఏర్పాట్లు చేశారు. రాత్రి మీనాక్షిదేవిగా చూడముచ్చటగా అమ్మవారిని అలంకరించారు. అద్దాల మండపంలో ముగ్గురమ్మల మూలపుటమ్మ అనేలా శక్తిస్వరూపిణులను అలంకరించారు. అలాగే చౌడేశ్వరిదేవాలయం, సాధుకామాక్షమ్మ ఆలయం, ఉదయగిరి ఎల్లమ్మ ఆలయం, వెంకటరాజంపేట కనకదుర్గ ఆలయం, దసరా వేడుకలు ఘనంగా జరిగాయి.

# బుడుగుంటపల్లె కళ్యాణోత్సవంలో పంజం



**రైల్వేకోడూరు రూరల్, అక్టోబరు 21 ప్రభాతవార్త**

రైల్వేకోడూరు మండలంలోని కె.బుడుగుంటపల్లె గ్రామంలో గత మూడు రోజులుగా వేంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవం, పలురకాల ఉత్సవాలను గ్రామంలోని ఆలయ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అన్నమయ్యజిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ దార్ల చంద్రశేఖర్, సూరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పంజం సుకుమార్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నివిధాలుగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనే సదుద్దేశ్యంతో ఆయన కోసం ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సురక్ష ద్వారా పేదలకు వైద్య సేవలు



**దువ్వూరు, అక్టోబరు 21, ప్రభాతవార్త:**

ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయని ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి, తహసీల్దార్ రమాకుమారిలు అన్నారు. శనివారం మండల పరిధిలోని చిన్నసింగనపల్లె గ్రామ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో చిన్నసింగనపల్లె, గొల్లపల్లె, ఎల్లాల కొట్టాలు, తదితర గ్రామాలకు చెందిన ప్రజలకు వైద్యసేవలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ డాక్టర్లతో సహా స్పెషలిస్టు డాక్టర్లు గ్రామాల్లోకి వచ్చి వైద్యసేవలు అందించడంతో పేద ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ఈ శిబిరంలో డా.సురేష్‌బాబు. దీప్తి, శ్రీధర్‌రెడ్డిలు వైద్యపరీక్షలు నిర్వహించారు. సుమారు 500 మందికి వైద్య పరీక్షలు ఎనిర్వహించి మందులు పంపిణీ చేశారు. వీరిలో నలుగురికి మెరుగైన వైద్యసేవలు అవసరమని గుర్తించి కార్పొరేట్ ఆసుపత్రులకు ఆరోగ్యశ్రీ ద్వారా రెఫర్ చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లికార్జున్, ఇతర నాయకులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ విజయలక్ష్మిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన మహాలక్ష్మి దేవి



**బద్వేలు అర్బన్, అక్టోబర్ 21 ప్రభాతవార్త :**

దసరా ఉత్సవాలలో భాగంగా శ్రీ మహాలక్ష్మిదేవి ఆలయంలో శనివారం ఆలయకమిటి అధ్యక్షులు పివిఎన్. ప్రసాద్, సెక్రటరి కొలిశెట్టి రమేష్, ట్రెజరర్ చీదళ్ల వెంకటసుబ్బయ్యలతో పాటు పలువురు కమిటి సభ్యులు ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంకాలం శ్రీ విజయలక్ష్మిదేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. పగలు ప్రత్యేక ఉభయదాతలుగా మెంటా ప్రసాద్, అనుమలశెట్టి బాల సుబ్బయ్య, వల్లంకొండు నాగరాజ, శ్రీకాకుళం వెంకటసుబ్బయ్య, వల్లంకొండు సత్యనారాయణ, మేడా అంజన్‌కుమార్, జాలాది వెంకటరమణ, వల్లంకొండు లక్ష్మినారాయణ, చీద్రాల నాగరాజ, రాచపూటి శివప్రసాద్, చిన్ని బసవయ్య, ఆర్టీసీ ఎంప్లాయ్ సుందరయ్య, మహిళా మండలి అధ్యక్షురాలు చింతకుంట ధనమ్మ, చీదళ్ల వెంకటసుబ్బమ్మ, సముద్రాల పుల్లయ్యలతో పాటు పలువురు ఉభయదాతలకు అమ్మవారి సన్నిధిలో విశేష పూజలు నిర్వహించి శాలువా, పూలమాలలతో సత్కరించి వేదపండితుల మంత్రోచ్చారణతో ఆశీర్వదించారు. అనంతరం రాత్రి శ్రీ విజయలక్ష్మిదేవి అలంకారంలో అమ్మవారు దర్శనమిచ్చారు రాత్రి ఉభయదాతలుగా మురారిశెట్టి వెంకటేశ్వర్లు, సతీమణి అన్నపూర్ణమ్మ కుటుంబ సభ్యులకు విశేష పూజలు చేశారు. అలాగే భక్తులకు ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, పబ్బతి హజరత్, చిందుకూరి సుధాకర్, పబ్బతి సత్యనారాయణ, మెంటా ప్రసాద్, సురేష్, పబ్బతి చక్రపాణిలతో పాటు పలువురు కమిటి సభ్యులు భక్తులు పాల్గొన్నారు.